## విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార తెలుగు దినపత్రిక 'సంక్షేమ సాక్షి' లో విలేకరులుగా పనిచేయుటకు అని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాల నుండి బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి

సెల్ : 9951813334

E.mail : sankshemasakshi@mail.com



# సంక్షేమ సాక్షి

తెలుగు దిన పత్రిక

Printed and Published From : Kurnool | చీఫ్ ఎడిటర్ : కె.రాజేశ్వరి | గురువారం 03 సెప్టెంబర్, 2026 | సంపుటి : 3 / సంచిక : 348 / పేజీలు : 8 / వెల : రూ.2/-




## ముఖ్యమంత్రి విజయ్ చారిత్రాత్మక నిర్ణయం..!!

# వాళ్లపై ఉన్న కేసులన్నీ ఎత్తివేత..!

- రైతులను రాష్ట్రానికి "వెన్నెముక"గా అభివర్ణించిన ముఖ్యమంత్రి విజయ్..
- తమ డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేసిన ఉపాధ్యాయులపై కూడా కేసులు నమోదు
- వారిపై పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడి
- తాజా నిర్ణయంతో రైతులు, ఉపాధ్యాయులకు భారీ ఊరట లభించనుంది...
- ఏ కేసులు, ఎన్ని కేసులు ఉపసంహరించనున్నారు? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాలి

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరసనలు చేపట్టిన రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. SIPCOT, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులకు వ్యతిరేకంగా, అలాగే తమ డిమాండ్ల కోసం ఆందోళన చేసిన వారిపై కేసులు ఎత్తివేయడంతో లక్షలాది మందికి భారీ ఊరట లభించనుంది. ప్రజాస్వామ్యబద్ధంగా హక్కులను వినియోగించుకున్న వారిపై కేసులు ఉండకూడదన్నది సీఎం అభిప్రాయం.

తమిళనాడులో ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నిరసనలు చేపట్టిన రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం విజయ్ ప్రకటించారు. మే 2021 నుంచి 2026 మధ్య వివిధ నిరసనల్లో పాల్గొన్న రైతులు, టీచర్లపై అనేక కేసులు నమోదయ్యాయని విజయ్ తెలిపారు. ఆ కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో బాధితులు ఇబ్బందులు

..2లో..

# ఉత్తరాంధ్రకు గోదారమ్మ..!!

## జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఉత్తరాంధ్ర వాసుల కల సాకారం అయింది
- రెగ్యులేటర్ ఆన్ చేసి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల
- తొలుత సీఎం చంద్రబాబు పోలవరం ఎడమ ప్రధాన కాలువ శిలాఫలకం ఆవిష్కర
- ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ కాలువ వద్దకు చేరుకున్నారు

**పాయకరావుపేట:** ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఉత్తరాంధ్ర వాసుల కల సాకారం అయింది. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చేరుకున్నాయి. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీఎల్ పురం వద్ద సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రెగ్యులేటర్ ఆన్ చేసి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేశారు. తొలుత సీఎం చంద్రబాబు పోలవరం ఎడమ ప్రధాన కాలువ శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ కాలువ వద్దకు చేరుకున్నారు. అక్కడ గోదారమ్మకు సీఎం జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అనిత, అచ్చెన్నాయుడు, ఎంపీ సి.ఎం.రమేశ్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పవన్‌కు చంద్రబాబు

# స్పెషల్ కాల్..!



- పవన్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు
- ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా..త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు
- రాష్ట్ర పునర్నిర్మాణంలో కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పవన్ నిరంతరం కృషి

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం కేరళలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ ఆరోగ్యంపై ఆరా తీశారు. పంచాయతీరాజ్, గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో పవన్ కృషిని చంద్రబాబు కొనియాడారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఆయన నిబద్ధతను ప్రశంసించారు. మంత్రి నారా లోకేష్ కూడా పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా పవన్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు.. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. చంద్రబాబు తన సందేశంలో పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో చేపడుతున్న సంస్కరణలను ప్రస్తావించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం నుంచి పచ్చదనం పెంపు వరకు ఆయన తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో కూటమి ఇచ్చిన హామీలను

..2వ పేజీలో



## ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర కావడం

# ఖాయం

### : సీఎం చంద్రబాబు

- గోదావరి, కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులనూ అనుసంధానం చేస్తాం
- ప్రతి ఎకరాకూ నీళ్లిచ్చి జలహారతితో తెలుగుతల్లి రుణం తీర్చుకుంటాం..
- వచ్చే ఏడాదికి సింహాద్రి అప్పన్న చెంతకు గోదావరి జలాలు..
- రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం...
- నిండు మనసుతో దీవెన ఫలితంగానే అనకాపల్లికి గోదారమ్మ వచ్చింది
- రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీళ్లిచ్చి జలహారతితో తెలుగుతల్లి రుణం తీర్చుకుంటాం
- గలగలా గోదావరి, బిరబిరా కృష్ణమ్మ పరుగులతో రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తాం
- ఈ జల విజయం.. ప్రజల విజయం. జలం ఉంటే జీవం.. జీవితం...
- గంగమ్మ ఉంటేనే పరిశ్రమలు, ఉపాధి, భద్రత, భవిష్యత్తు...
- 2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడం పోలవరానికి శాపమైంది
- 2024లో ప్రజలు కూటమిని గెలిపించి పోలవరానికి శాపవిముక్తి చేశారు
- గోదావరి, కృష్ణా నదులతో ప్రజలకు మంచి జరగాలనేది నా జీవితాశయం
- ఎడమ కాలువను విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానిస్తాం

**పాయకరావుపేట:** గోదావరి, కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులనూ అనుసంధానం చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఎకరాకూ నీళ్లిచ్చి జలహారతితో తెలుగుతల్లి రుణం తీర్చుకుంటామని చెప్పారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీఎల్ పురం వద్ద పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా

..2వ పేజీలో

## ప్రపంచ పవర్‌ఫుల్ దేశాల సరసన..

# భారత్..!!

## జాబితా నుంచి అమెరికా ఔట్..!

- బెలారస్ అధ్యక్షుడు చైనా, రష్యా పక్కన భారత్‌ను మూడు కీలక శక్తులలో ఒకటిగా పేర్కొన్నారు
- ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, ఇరాన్ సమస్యపై దౌత్యం...
- పుతిన్‌తో భేటీ భారత్ పెరుగుతున్న అంతర్జాతీయ ప్రభావాన్ని చాటాయి
- చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాలి
- ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలు
- అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది

2లో



కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు.

**భారత్, చైనా, రష్యానే మూడు శక్తులు...** SCO వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ.. సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది.

**ఇరాన్‌పై దాడులపై SCO కీలక ప్రకటన...** ఇదే సమయంలో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై SCO తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా.. ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయ–దౌత్య పరిష్కారమే

కిర్గిజిస్థాన్‌లోని SCO సదస్సులో భారత్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. బెలారస్ అధ్యక్షుడు చైనా, రష్యా పక్కన భారత్‌ను మూడు కీలక శక్తులలో ఒకటిగా పేర్కొన్నారు, అమెరికాను జాబితా నుండి మినహాయించారు. ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, ఇరాన్ సమస్యపై దౌత్యం, పుతిన్‌తో భేటీ భారత్ పెరుగుతున్న అంతర్జాతీయ ప్రభావాన్ని చాటాయి. ఈ పరిణామాలు భారత్ వ్యూహాత్మక ప్రాధాన్యతను పెంచాయి.

సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక

గురువారం 03 సెప్టెంబర్, 2026

# ప్రపంచ పవర్‌ఫుల్ దేశాల సరసన భారత్..!!

**(మొదటిపేజీ తరువాయి)** మార్గమని తన వైఖరిని కొనసాగించింది.
**ఉగ్రవాదంపై మోదీ స్పష్టమైన వైఖరి...** SCO సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోదీ.. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.
**మోదీ-పుతిన్ భేటీ.. కీలక చర్చలు...** SCO సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధనం, అంతరిక్షం, ఆర్థిక సహకారంతో పాటు పశ్చిమాసియా, బ్లాక్ సీ ప్రాంత పరిణామాలపై చర్చించారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోదీ పునరుద్ఘాటించారు.
**మొత్తంగా బిష్కెక్ SCO సదస్సు..** భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోదీ స్పష్టమైన వైఖరి, రష్యా-చైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

### ముఖ్యమంత్రి విజయ్ చారిత్రాత్మక నిర్ణయం..!!

## వాళ్లపై ఉన్న కేసులన్నీ ఎత్తివేత..!

**(మొదటిపేజీ తరువాయి)** ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులను రాష్ట్రానికి "వెన్నెముక"గా అభివర్ణించిన ముఖ్యమంత్రి విజయ్.. SIPCOT పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రతిపాదిత పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న రైతులపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యలను వ్యక్తం చేసిన వారిపై కేసులు కొనసాగడం సరికాదని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తమ డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేసిన ఉపాధ్యాయులపై కూడా కేసులు నమోదయ్యాయని విజయ్ తెలిపారు. వారిపై పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం యాంటీ-NEET ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకునేందుకు కూడా నిర్ణయించింది. తాజా నిర్ణయంతో రైతులు, ఉపాధ్యాయులకు భారీ ఊరట లభించనుంది. అయితే ఏ కేసులు, ఎన్ని కేసులు ఉపసంహరించనున్నారు? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

### ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర కావడం

## ఖాయం: సీఎం చంద్రబాబు

**(మొదటిపేజీ తరువాయి)** నమ్ముతున్నట్లు చెప్పారు. ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర కావడం ఖాయమన్నారు.
**వచ్చే ఏడాదికి సింహాద్రి అప్పన్న చెంతకు గోదావరి జలాలు..** "అనకాపల్లి బెల్లమంత తియ్యగా ఈరోజు ఎప్పటికీ గుర్తుంటుంది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. నిండు మనసుతో దీవెన ఫలితంగానే అనకాపల్లికి గోదారమ్మ వచ్చింది. వెలిగొండతో కృష్ణమ్మను తరలించి మార్కాపురం జిల్లాకు నీళ్లిచ్చాం. తూర్పు కనుమలు, అడవులు, నదులు, హైవేలను దాటుకుని ఉత్తరాంధ్రకు గోదావరి వచ్చింది. వచ్చే ఏడాది నాటికి సింహాద్రి అప్పన్న, అరసవెల్లి సూర్యనారాయణ స్వామిచెంతకూ గోదావరి జలాలు తీసుకెళ్తాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీళ్లిచ్చి జలహారతితో తెలుగుతల్లి రుణం తీర్చుకుంటాం. గలగలా గోదావరి, బిరబిరా కృష్ణమ్మ పరుగులతో రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తాం. ఈ జల విజయం.. ప్రజల విజయం. జలం ఉంటే జీవం.. జీవితం. గంగమ్మ ఉంటేనే పరిశ్రమలు, ఉపాధి, భద్రత, భవిష్యత్తు.
**గొడ్డలి పార్టీతో పోలవరానికి శాపం...** 2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడం పోలవరానికి శాపమైంది. 2024లో ప్రజలు కూటమిని గెలిపించి పోలవరానికి శాపవిముక్తి చేశారు. గొడ్డలి పార్టీ విపక్షంలోనూ విషం కక్కుతోంది. విశాఖ రాజధాని అని మాయమాటలు చెప్పారు.. మావిగన్ అని మాట మార్చారు. సరిగా పనిచేయకపోతే కఠిన చర్యలు తప్పవని కాంట్రాక్టర్లను హెచ్చరించా. గోదావరి, కృష్ణా నదులతో ప్రజలకు మంచి జరగాలనేది నా జీవితాశయం. కాలువలో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వం సమర్థత ఉన్నాయి. ఎడమ కాలువను విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానిస్తాం. 2028 నాటికి 12 ప్రాజెక్టులు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. అందరూ అసూయపడేలా అనకాపల్లి జిల్లా అభివృద్ధి చెంది మరో రంగారెడ్డి అవుతుంది. రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్రకే వలస వచ్చే విధంగా మారుతుంది. ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర, ఉన్నతాంధ్ర కావడం ఖాయం. విశాఖకు ఐదు డేటా సెంటర్లు వస్తే ఐదు టీఎంసీల నీళ్లు కావాలి. 500 టీఎంసీలు తెచ్చే శక్తి మనకు ఉంది"అని చంద్రబాబు అన్నారు

### కన్న తండ్రిపై కొడుకుల పైశాచికత్వం..! నడిరోడ్డుపైనే కర్రలతో దాడి..

మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. భూమి విక్రయానికి సంబంధించిన వివాదంతో 65 ఏళ్ల వృద్ధ తండ్రిపై ఇద్దరు కుమారులు నడిరోడ్డుపైనే కర్రలతో దాడి





చేశారు. ఈ ఘటన ఇందాపూర్ పట్టణ సమీపంలోని సలీమ్ లాన్స్ ప్రాంతంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుకారాం కిసన్ రౌత్ తన ఇద్దరు కుమారులు సంజయ్ తుకారాం రౌత్, రాజేంద్ర తుకారాం రౌత్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్య అంజనా రౌత్ పేరుతో ఉన్న భూమిని విక్రయించిన విషయమై కుమారులు తండ్రిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మాటామాటా పెరిగి వివాదం తీవ్రరూపం దాల్చింది. ఇద్దరు కుమారులు కలిసి తండ్రిపై కర్రలతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నడిరోడ్డుపై వృద్ధుడిని కొడుతున్న దృశ్యాలను పలువురు వీడియో తీసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తండ్రి తుకారం ఫిర్యాదు ఆధారంగా ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేసిన ఇందాపూర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. భూమి విక్రయానికి సంబంధించిన వివాదమే దాడికి కారణమా? ఇతర అంశాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

### అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా

## ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా

**అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది.**

అయోధ్య : అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585



దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్ట్రన్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు.
**ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులు..** రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

### హైదరాబాద్-విజయవాడ హైవేపై వెళ్లేవారికి సూపర్ న్యూస్..

## ప్రభుత్వం కీలక నిర్ణయం..

**ఇకపై టెన్షన్ అవసరం లేదు..**

**హైదరాబాద్-విజయవాడ హైవేపై వెళ్లేవారికి గుడ్ న్యూస్. హైవేపై 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. ఈ మేరకు 5 తేదీన ప్రారంభించేందుకు రంగం సిద్ధమైంది. హైవేపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే చికిత్స పొందవచ్చు. దీంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందనున్నాయి.**



హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి భారీ ఊరట కలగనుంది. ఈ హైవే ఎన్‌హెచ్-65పై 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని తెలంగాణ సర్కార్ అందుబాటులోకి తీసుకురానుంది. నకిరేకల్ వద్ద నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఈ నెల 5వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రూ.32 కోట్లతో ఈ ఆస్పత్రిని నిర్మించారు. ఇది అందుబాటులోకి రానుండటంతో హైవేపై ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌లోనే బాధితులకు చికిత్స అందించేందుకు సహాయపడునుంది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే చికిత్స అందకపోవడంతో చాలామంది మరణిస్తున్నారు. ఈ ఆస్పత్రి రాకతో ఇలాంటి సమయాల్లో సత్వర చికిత్స అందించేందుకు ఉపయోగపడనుంది. ప్రస్తుతం నేషనల్ హైవేపై నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి వద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు క్షతగాత్రులను నల్గొండ లేదా హైదరాబాద్‌కు చికిత్స కోసం తరలించాల్సి వస్తోంది. దీంతో వెంటనే వైద్యం అందక చాలామంది మరణిస్తున్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వ ఆస్పత్రి రాకతో ఆ ఇబ్బంది ఉండదు గోల్డెన్ అవర్‌లోనే చికిత్స అందించడం వల్ల ప్రాణనష్టం జరగకుండా బాధితులను కాపాడే అవకాశం ఉంటుంది. హైవేపై వెళ్లే ప్రయాణికులకు కాకుండా నకిరేకల్ చుట్టపక్కల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ ఆస్పత్రి రాకతో ప్రయోజనం చేకూరనుంది. ఈ గవర్నమెంట్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ సర్వీసులతో పాటు ట్రామా కేర్, ఐసీయూ, ఆర్థోపెడిక్‌తో పాటు సర్జరీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇక డయాగ్నోస్టిక్ సేవలు కూడా ఇందులో ఉన్నాయి. డిజిటల్ ఎక్స్‌రే, స్కానింగ్, 24 గంటల పాథాలజీ ల్యాబ్ ఫెసిలిటీ ఉంది. ఇక గర్భిణుల కోసం ప్రసూతి సేవలు, శిశువుల కోసం ప్రత్యేక సేవలు కూడా ఈ ఏరియా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి. నకిరేకల్ చుట్టపక్కల మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఆస్పత్రి ప్రజల అవసరాలకు సరిపోవడం లేదు. రోగుల సంఖ్య ఎక్కువ కావంతో ఆస్పత్రిలో వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఈ ఆస్పత్రిని 100 పడకలుగా అప్‌గ్రేడ్ చేశారు. ఇందుకోసం ప్రత్యేక భవనాన్ని నిర్మించారు. 5 నెలల క్రితం నిర్మాణ పనులు పూర్తవ్వగా.. ఇప్పుడు రోజుకు 250 వరకు ఓపీ వస్తుంది. ఇప్పుడు పూర్తి స్థాయిలో వైద్య సేవలు ప్రారంభమైతే రోగుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2022లో ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు పనులు పూర్తి కావడంతో పూర్తి స్థాయిలో ప్రారంభిస్తున్నారు. మొత్తానికి ఈ 100 పడకల ఆస్పత్రి రాకతో హైవేపై వెళ్లేవారితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఊరట కలగనుందని చెప్పవచ్చు.

# పవన్‌కు చంద్రబాబు స్పెషల్ కాల్..!

**(మొదటిపేజీ తరువాయి)**
నెరవేర్చేందుకు పవన్ నిరంతరం పనిచేస్తున్నారని కొనియాడారు. ఇక పవన్ పుట్టినరోజున చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసి ఆరోగ్యం గురించి ఆరా తీశారు.
**ప్రస్తుతం కేరళలో పవన్ కల్యాణ్...** ప్రస్తుతం పవన్ కల్యాణ్ కేరళలో ఉన్నారు. ఇటీవల ముంబైలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన.. ఆ తర్వాత కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. శస్త్రచికిత్స అనంతర చికిత్సలో భాగంగా ఫిజియోథెరపీతో పాటు ఆయుర్వేద చికిత్స కూడా తీసుకుంటున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రస్తుతం కేరళలో ఉంటూ చికిత్స కొనసాగిస్తున్నారు.
**ఈసారి కేరళలోనే పుట్టినరోజు...** చికిత్స, విశ్రాంతి కారణంగా పవన్ కల్యాణ్ ఈసారి తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారు. సాధారణంగా పవన్



జన్మదినం సందర్భంగా అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి పవన్ స్వయంగా వేడుకలకు దూరంగా ఉండి ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు. శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేష్ ఇదిలా ఉండగా.. పవన్‌కు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్‌ను సినీ అభిమానులకు 'పవర్ స్టార్', జనసైనికులకు 'సేనాని', తనకు దేవుడిచ్చిన అన్నయ్యగా లోకేష్ అభివర్ణించారు. ఆయన ఆయురారోగ్యాలతో వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## బస్సు బోల్తా 16 మంది మృతి..

**28 మందికి గాయాలు**

**ఆంధ్రజ్యోతి :** ఈజిప్టులోని తూర్పు సినాయ్ ద్వీపకల్పంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన దహాబ్ - నువేబా నగరాల మధ్య ఉన్న




రహదారిపై ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 16 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 28 మంది తీవ్రంగా గాయపడినట్లు ఈజిప్ట్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు: ప్రమాదానికి గురైన బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉండగా, వారిలో 22 మంది జోర్డాన్ దేశస్థులు ఉన్నట్లు జోర్డాన్ అధికారిక టీవీ ఛానెల్ తెలిపింది. మరణించిన 16 మందిలో కనీసం 10 మంది జోర్డాన్ పౌరులు ఉన్నట్లు సమాచారం.
**రక్షణ చర్యలు:** సమాచారం అందుకున్న వెంటనే ఈజిప్ట్ ఆరోగ్య శాఖ 20 అంబులెన్సులను సంఘటనా స్థలానికి తరలించింది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ మంత్రి ఖలీద్ అబ్దెల్ గఫార్ ఆయా ఆసుపత్రుల్లో అత్యవసర పరిస్థితి (హై అలర్ట్) ప్రకటించి, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. కాగా, బస్సు బోల్తా పడటానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా వెల్లడి కాలేదని, దీనిపై ఈజిప్ట్ పోలీసులు విచారణ జరుపుతున్నారని అధికారులు తెలిపారు.

## మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట

**: మంత్రి అజహరుద్దీన్**

**హైదరాబాద్ :** మైనారిటీ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ స్పష్టం చేశారు. రంగారెడ్డి



జిల్లాలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ఆర్థిక సాయం, ఉపాధి పరికరాలను పంపిణీ చేశారు. మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీకి చెందిన 13 మందికి రూ. 60 వేల విలువైన జనరేటర్లు, టూల్ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లు, జనరేటర్లు, టూల్ కిట్లను సద్వినియోగం చేసుకొని మహిళలు, యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మైనారిటీల సంక్షేమంపై తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని తెలిపారు. ముస్లింల హజ్ ఏర్పాట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ. 7 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. పాతబస్తీ యువత విద్య, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కమ్యూనిటీ పెద్దలు యువతకు సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు. చేపలు పట్టడం నేర్పించినట్లుగా యువతకు ఉపాధి నైపుణ్యాలు అందించి వారికి తమకు తాముగా, ఇతరులకు అండగా నిలిచేలా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. నిధుల డిమాండ్ల విషయమై స్పందిస్తూ.. తాను టెస్ట్ ప్లేయర్ లాంటివాడినని, పదవిలో ఉన్నంతకాలం ప్రజల సంక్షేమం కోసం పూర్తి అంకితభావంతో పనిచేస్తానని తేల్చిచెప్పారు. టీజీఎంఎఫ్‌సీ (౧+వీఖీజ) ఛైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్‌తో కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ఆ విమానాశ్రయాల పనులు

## వేగవంతం చేయండి

**: సీఎం రేవంత్‌రెడ్డి**


**ఢిల్లీ :** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు




కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని కోరారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో రన్ వే ఫైనలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు. ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో నేడు టోకెన్ల జారీ నిలిపివేత

**తిరుమల :** తిరుమల శ్రీవారి దర్శనానికి తిరుపతిలోని మూడు కేంద్రాల వద్ద ఇచ్చే ఎస్-ఎస్‌డీ టోకెన్లను బుధవారం రద్దు చేశారు. శుక్రవారం దర్శనానికి సంబంధించి



గురువారం నుంచి యథావిధిగా టోకెన్లు జారీ చేయనున్నారు. గత పది వారాలుగా టోకెన్లను రద్దు చేస్తుండటంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు. ఈ మాసంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరగనుంది. శ్రీవారిని ఆగస్టులో 24.56 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ కానుకలు రూ.137.44 కోట్లు లభించాయి.

## జిల్లాలో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను

# పకడ్బందీగా అమలు చేయాలి

**బల్క్ వేస్ట్ జనరేటర్లందరూ నిబంధనలను పాటించేలా చర్యలు**

**అక్టోబర్ 31 నాటికి ఆన్‌సైట్ ప్రాసెసింగ్ లక్ష్యం సాధించాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లె సంక్షేమ సాక్షి** : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 అమలును పకడ్బందీగా పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ప్రత్యేక సెల్ సమావేశాన్ని బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నిర్వహించారు. సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ నెం.6174/2023లో ఇచ్చిన ఆదేశాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సెల్‌కు జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా, జాయింట్ కలెక్టర్ వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తుండగా పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, విద్య, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఘన వ్యర్థాల సేకరణ, విభజన, ప్రాసెసింగ్, డంపింగ్ తదితర అంశాలపై సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతిరోజూ సుమారు 147.50 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి, సేకరణ జరుగుతుండగా, ప్రస్తుతం 36.80 టన్నులు మాత్రమే ప్రాసెసింగ్ అవుతున్నాయని అధికారులు వివరించారు. మిగిలిన 110.70 టన్నుల వ్యర్థాలు డంప్‌సైట్‌కు తరలుతున్నట్లు తెలిపారు. డంప్‌సైట్‌కు తరలించే వ్యర్థాల పరిమాణాన్ని గణనీయంగా తగ్గిస్తూ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



**46 బల్క్ వేస్ట్ జనరేటర్ల గుర్తింపు...** సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం రోజుకు 100 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ ఘన వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు, 40,000 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ రోజువారీ నీటి వినియోగం కలిగిన సంస్థలు, 20,000 చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన భవనాలు బల్క్ వేస్ట్ జనరేటర్లుగా పరిగణించబడతాయి. వీటిలో ఏ ఒక్క ప్రమాణాన్ని నెరవేర్చినా దీఔ+ పరిధిలోకి వస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 46 బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇంకా ఎవరైనా ఈ పరిధిలోకి వచ్చే సంస్థలు ఉంటే రీ-సర్వే ద్వారా గుర్తించి, సెంట్రలైజ్డ్ ాఔవీ పోర్టల్‌లో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

**అక్టోబర్ 31 నాటికి ఆన్‌సైట్ ప్రాసెసింగ్ పూర్తి చేయాలి...** బల్క్ వేస్ట్ జనరేటర్లు తమ సంస్థల్లోనే తడి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేసేలా ఆన్‌సైట్ కంపోస్టింగ్/ప్రాసెసింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను అక్టోబర్ 31 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలను పాటించకుండా ఆన్‌సైట్ ప్రాసెసింగ్ చేపట్టని దీఔ+లపై నిబంధనల మేరకు కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాల్లో నిబంధనల ఉల్లంఘన కొనసాగితే ప్రత్యేక సెల్ ఆదేశాల మేరకు నీరు, విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసే విధంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

**నాలుగు రకాలుగా వ్యర్థాల విభజన...** సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం ప్రతి ఇంటి నుంచి, సంస్థ నుంచి వ్యర్థాలను మూలస్థాయిలోనే తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, స్పెషల్ కేర్ వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా విభజించి అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ నాలుగు-స్ట్రీమ్ విభజన 2026 నిబంధనల్లో తప్పనిసరి చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఐఈసీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పీడీ డీఆర్డీఏ, పీడీ మెప్మా, పాఠశాల విద్య, ఉన్నత విద్యాశాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రెండు రోజుల్లో సమర్పించాలని సూచించారు.

**ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు..** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ప్రతి వారం ఒక రోజు శ్రమదానం తరహాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్జీవోలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాల సేకరణతో పాటు వాటిని శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం, డంపింగ్‌ను తగ్గించడం, ప్రజల్లో వ్యర్థాల విభజనపై అవగాహన కల్పించడం ద్వారా జిల్లాను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేసీ శివ నారాయణ శర్మ, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, విద్య, వైద్యం, డిఆర్డిఏ, మెప్మా, ఆర్డబ్ల్యూఎస్, జీఎస్టి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మదనపల్లె ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా

# సిరివెలు చరణ్ కుమార్

**మదనపల్లి సంక్షేమ సాక్షి** .మదనపల్లె నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు బుధవారం జరిగాయి.ఈ సందర్భం గా రన్ టీవీ ఎండి సిరివేలు చరణ్ కుమార్ ను గౌరవ సలహాదారులు గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపోర్టర్లు , వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# గుంతల రోడ్లకు మోక్షం..

**రూ.3.40 కోట్లతో 8 కి.మీ. నూతన రహదారి**

**కనగానపల్లి : సంక్షేమ సాక్షి** : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లకు పడిన గుంతలను సైతం పూడ్చలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శించారు. కనగానపల్లి మండలంలో రూ.3.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 8 కిలోమీటర్ల నూతన రహదారి పనులకు బుధవారం ఆమె భూమిపూజ చేశారు. ధర్మవరం--కళ్యాణదుర్గం ప్రధాన రహదారి నుంచి యలక్కుంట్ల మీదుగా భద్రాపురం వరకు ఈ రహదారిని నిర్మించనున్నారు. ఈ మార్గం యలక్కుంట్ల, నెమలివరం, బద్దలాపురం గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించేందుకు, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఈ రహదారి సౌకర్యవంతంగా మారుతుందన్నారు. గతంలో నిర్మించిన తారు రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గత ఐదేళ్లలో కనీసం ప్యాచ్‌వర్క్ కూడా చేపట్టకపోవడంతో రహదారి మరింత దెబ్బతిన్నదని సునీత పేర్కొన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు చొరవ తీసుకుని నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కనగానపల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ముఖ్యంగా రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. భూమిపూజ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అధినేత,ఉప ముఖ్యమంత్రి

# పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**శ్రీ కాళహస్తిలో భారీ బైక్ ర్యాలీ పలు సేవా కార్యక్రమాలు...తమ అధినేత జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు అబిషేకాలు**

**పవన్ కళ్యాణ్ కు శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి ...శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**

**శ్రీకాళహస్తి సంక్షేమ సాక్షి** : జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారికి శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర యువనేత, శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు అబిషేకాలు నిర్వహించారు. వారు నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుతూ వారికి భగవంతుడు ఆయస్సును ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నట్లు కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. వారు సంపూర్ణ ఆరోగ్య వంతుడుగా నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని ప్రార్థిస్తున్నట్లు శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించి భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ కురిపించారు. శ్రీ కాళహస్తి లో కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించి తమ అభిమాన నాయకుడు



పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీలో వందలాది బైకులతో జనసైనికులు, పార్టీ నాయకులు, వీర మహిళలు మరియు అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో జనసేన జెండాలతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లి"జనసేన యువజన విభాగం"లి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. యువతకు దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమంపై నాయకులు, జనసైనికులు తమ హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర యువనేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు.

## తిరుపతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి

# జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎమ్మెల్యే ఆరాణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

**పాల్గొన్నఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి సంక్షేమ సాక్షి** : తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించి పలు



సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి నగరంలో బుధవారం తిరుపతి ఎమ్మెల్యే ఆరాణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మరియు పలు కార్యక్రమాలలో జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యులు రాష్ట్ర పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ భారీ బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు,ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారికి భగవంతుడు ఆయస్సును ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నట్లు తెలిపారు. వారు సంపూర్ణ ఆరోగ్య వంతుడుగా నిండు నూరేళ్ళు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆరని శ్రీనివాసులు,డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ టౌన్ క్లబ్, నాలుగుకాళ్ల మండపం, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ సర్కిల్ మీదుగా కచ్చపి ఆడిటోరియం వరకు కొనసాగింది. జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో బైకులతో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ర్యాలీ అనంతరం కచ్చపి ఆడిటోరియంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పిఠాపురంలో జనసేన యూత్ వింగ్ 'జై కొట్టు' ఆవిష్కరణ కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేలాది బైకులతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిఠాపురం మొత్తం జనసేన నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారి రాజకీయ ప్రస్థానం, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు, జనసేన పార్టీ కోసం చేసిన ప్రయాణం, అలాగే 2024లో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజల కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేకంగా రూపొందించిన ఏవీల ద్వారా ప్రదర్శించారు. ప్రత్యేక గీతాలు, ఏవీలు కార్యక్రమానికి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిఠాపురంలో జరిగిన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరువ చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా ాజుణ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేశారు. పవన్ కళ్యాణ్ గారి ప్రజా ప్రస్థానం, ఆయన చేసిన పోరాటాలు, ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఏవీల రూపంలో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా డా. పసుపులేటి హరిప్రసాద్ గారు మాట్లాడుతూ, 2024లో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ గారు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని అన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణ వంటి అంశాలకు ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను తెలుసుకునే విధానం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ప్రజల నుంచి మంచి స్పందన పొందుతున్నాయని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా సేవకు మరింత ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తున్నారని, ఆయనపై ప్రజల్లో ఉన్న విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారి రాజకీయ, ప్రజాసేవా ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత కాలం సేవలు అందిస్తూ, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మదనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మదనపల్లె సంక్షేమ సాక్షి** : మదనపల్లె పట్టణంలో మదనపల్లి ప్రెస్ క్లబ్ నూతన ప్రధాన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుడా. అప్పినపల్లి భాస్కరాచారి గౌరవ సలహాదారు సిరివేలు చరణ్ కుమార్,అధ్యక్షులు నక్కింటి రవీంద్ర కార్యదర్శి మోడెం శ్రీనివాసరావు కోశాధికారి నానబాల కుమార్ ,నూతన కమిటీ ఎన్నికకు ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డా. అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మదనపల్లి ప్రెస్ క్లబ్ వేదికగా పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమిష్టి కృషితో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.గౌరవ సలహాదారు సిరివేలు




చరణ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమం, అభ్యున్నతికి తన సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ప్రజా సమస్యలు, సామాజిక లోటుపాట్లను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల పక్షాన కలం గళం వినిపించాలని సూచించారు.నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం కృషి చేస్తామని, సమాజ శ్రేయస్సులో మదనపల్లి ప్రెస్ క్లబ్‌ను ముందువరుసలో నిలుపుతామని స్పష్టం చేశారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను ప్రెస్ క్లబ్ సభ్యులుశాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక

గురువారం 03 సెప్టెంబర్, 2026


# కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో...
# వేగం, పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత

**ప్రజా సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలి**

**దిశా సమావేశంలో ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి, కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు**

**మదనపల్లె, సెప్టెంబర్ 2 సంక్షేమ సాక్షి :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర ప్రాయోజిత







పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి, వాటి ప్రయోజనాలను అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్మన్ పి.వి. మిథున్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రాయోజిత పథకాల అమలును మరింత మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం దిశా కమిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శాఖల వారీగా పథకాల పురోగతిని సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించాలని, ప్రజా ప్రతినిధులు లేవనెత్తే సమస్యలకు అధికారులు సూటిగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కేంద్రంలో తొలిసారిగా దిశా సమావేశం నిర్వహించడం సంతోషకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల సమీకరణ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు గరిష్ట ప్రయోజనం కల్పించడమే సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో నిర్మాణాత్మక చర్చలు జరిపి ప్రజలకు ప్రయోజనం చేకూరే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

**ఉపాధి హామీ పనిదినాలను పెంచాలి** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షిస్తూ, గత ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో పనిదినాలు తగ్గడానికి గల కారణాలను సమగ్రంగా పరిశీలించి, ఉపాధి హామీ పని దినాలను పెంచే విధంగా తగిన కార్యాచరణ నివేదిక అందించాలని అధికారులను ఎంపీ సూచించారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పనిదినాలు తగ్గడానికి కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల్లో మార్పుల కారణంగా తగ్గుదల ఉంటే ఆ వివరాలను స్పష్టంగా నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జాబ్‌కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాల లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు, అర్హతలను తప్పనిసరిగా పాటించి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో పశుపోషణపై ఆధారపడుతున్న కుటుంబాలకు అందిస్తున్న పశుదాణా నాణ్యత, పంపిణీ, లబ్ధిదారుల ఎంపికపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సూచించిన విధంగా తగిన కార్యాచరణతో మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కరువు నేపథ్యంలో తాగునీరు, సాగునీరు, పశువులకు దాణాకు ప్రాధాన్యత జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు, పశువులకు దాణా, నీటి కొరత లేకుండా అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ మిథున్ రెడ్డి సూచించారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట నీటి సరఫరాను పెంచాలని, ఎంపీ ల్యాడ్స్ నిధులను తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని తెలిపారు. పశువులకు మేత, నీటి కొరత ఏర్పడకుండా అవసరమైన దాణాను అందుబాటులో ఉంచడంతో పాటు పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జల్‌జీవన్ మిషన్ పనులను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న తాగునీటి పనులు, బిల్లులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. అత్యవసర తాగునీటి పనులకు అనుమతులు, సాంకేతిక పరిశీలనలు, నిధుల విడుదల వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు...**
ప్రజా ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చే భూసేకరణ, బిల్లుల చెల్లింపులు, కొత్త అనుమతులు, సీఎస్ఆర్ నిధులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. కొన్ని సమస్యలకు పరిపాలనా పరంగా ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను అన్వేషించాలని, అవసరమైన చోట వినూత్న విధానాలను అవలంబించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. శాఖల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవినీతి, అక్రమాలకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించేది లేదని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి...**
ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్, పట్టణ గృహ నిర్మాణ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సొంత స్థలాలు కలిగిన అర్హులైన లబ్ధిదారులకు పీఎంఏవై--అర్బన్ 2.0 కింద ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పీఎంఏవై--గ్రామీణ్ 2.0 కింద ప్రతిపాదించిన ఇళ్లకు అర్హత, స్థలాల వివరాలను త్వరగా పూర్తి చేసి మంజూరు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు 9 నుంచి 12 నెలల్లో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణంలో జాప్యానికి గల కారణాలను గుర్తించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పీలేరు మండలంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న హౌసింగ్ ప్లాట్లను గుర్తించి ఆక్రమణలు, అనధికార లావాదేవీలకు అవకాశం లేకుండా పరిరక్షించాలని సూచించారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని నిజమైన అర్హులైన లబ్ధిదారులకు వాటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.

**వ్యవసాయం, ఉద్యాన శాఖలపై సమీక్ష...** జిల్లాలో టమాటా పంటపై అధికంగా ఆధారపడుతున్న రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, మార్కెటింగ్, మద్దతు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత విస్తృతంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) తదితర పంటల బీమా పథకాలపై రైతుల్లో అవగాహన పెంచి, ఎక్కువ మంది రైతులు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కరువు పరిస్థితుల్లో రైతులకు పంట నష్టం నుంచి రక్షణ కల్పించేందుకు బీమా పథకాలలో రైతుల భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్యమన్నారు.

**విద్యుత్ సేవల్లో పెండింగ్ దరఖాస్తులకు త్వరిత పరిష్కారం...**
విద్యుత్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలుపై ఎంపీ సమీక్షించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద అందిన దరఖాస్తులు, మంజూరైన కనెక్షన్లు, సబ్సిడీ పొందిన లబ్ధిదారుల వివరాలను సమీక్షించి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో దరఖాస్తుదారులు చెల్లించిన తేదీ ఆధారంగా సీనియారిటీ జాబితాను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి మండలంలోని సబ్‌స్టేషన్ స్థాయిలో జాబితాలను సక్రమంగా నిర్వహించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే ప్రజా సమస్యలపై వినతులను అధికారులు సీరియస్‌గా పరిగణించి, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఎంపీ స్పష్టం చేశారు.

**ఎంపీ ల్యాడ్స్ పనుల్లో నాణ్యత, సమయపాలన తప్పనిసరి...**
ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎంపీ ల్యాడ్స్‌కు సంబంధించిన ప్రతిపాదనలు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిశీలించి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత వినియోగ ధ్రువీకరణ పత్రాలు, పూర్తి ధ్రువీకరణ పత్రాలు, నాణ్యత నియంత్రణ (రుజ) ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట థర్డ్ పార్టీ క్వాలిటీ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రతి అభివృద్ధి పనిని పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయడం ద్వారా ప్రజలకు సకాలంలో ప్రయోజనం అందుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో ఘనంగా డిప్యూటీ సీఎం
## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి సెప్టెంబర్ 2 సంక్షేమ సాక్షి** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు,





కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయాన్నే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాయకులు గందోడి చరణ్ రాయల్ భూదేవి హోటల్ మురళి ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో పుంగనూరు నియోజకవర్గ నాయకులు కోలా సోమశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల రమణ, సిరి వేలు చిన్న రాయల్ తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గత రెండేళ్లుగా రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నాయకులు ప్రజలకు వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి జనసేన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ముఖ్య నాయకుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నగేష్, నరేష్, లీలా కుమార్, నాగ్, రాఖీతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**భారీ బైక్ ర్యాలీ ,ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం**

**పీలేరు సంక్షేమ సాక్షి :** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మరియు పీలేరు జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పీలేరులో జనసేన





కార్యకర్తలు ఉదయం 6 గంటలకు ఆలయానికి వెళ్లి పవన్ కళ్యాణ్ పేరున ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. అనంతరం భవిత స్కూల్ యందు వికలాంగులకు విద్యార్థులకు ప్లేట్స్ పెన్నులు బుక్స్ బాక్సులు పెన్సిల్లు పంపిణీ చేయడం జరిగింది ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో అనంతం పీలేరు పెట్రోల్ బంక్ నుండి మార్కెట్ యార్డ్ వరకు జనసేనకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం కోసం ఎల్ఈడి వాల్ ను ఏర్పాటు చేసి కార్యకర్తలు అందరూ కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో కలప రవి జిల్లా కార్యదర్శి, మోహనకృష్ణ పీలేరు మండల అధ్యక్షులు, గురు మోహన్ పీలేరు మండల ఉపాధ్యక్షులు, గజేంద్ర పీలేరు మండల ప్రధాన కార్యదర్శి, ధన శేఖర్ ప్రధాన కార్యదర్శి, రాజేష్, షఫీ కార్యదర్శులు కామిశెట్టి సుధాకర్, నరేష్, మోకాటి సుబ్బయ్య, గాలి మహేష్, నక్కా గోపి, కోల్ కోల్ విజయ్ కుమార్, బెజవాడ భాస్కర ,తోట బాలాజీ, మున్నా, రాఘవ, దీపాని ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో అంబరాన్నంటిన డిప్యూటీ సీఎం
## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో హోరెత్తిన పుంగనూరు - భారీ స్కూటర్ ర్యాలీ, అన్నదానం**

**జనసంద్రమైన నియోజకవర్గ కేంద్రం**

**పుంగనూరు సెప్టెంబర్ 2 సంక్షేమ సాక్షి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొనిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పుంగనూరు నియోజకవర్గ కేంద్రంలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. పార్టీ సీనియర్





నాయకుడు కోల సోమశేఖర్ నేతృత్వంలో జనసైనికులు, వీరమహిళలు అభిమానులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన భారీ స్కూటర్ ర్యాలీ పుంగనూరు పుర వీధుల్లో కన్నులపండువగా సాగింది. ముడిపా సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ట్రావెల్స్ బంగ్లా వరకు వందలాది స్కూటర్లతో నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన ఈ ప్రదర్శనతో పట్టణం జనసేన జెండాలతో ఎర్రబారింది. 'జై జనసేన', 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి' అనే నినాదాలతో పుంగనూరు వీధులు మార్మోగాయి. ర్యాలీ అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ల ద్వారా పవన్ కళ్యాణ్ 'జనసేన యువజన విభాగం' ఆవిష్కరణ ప్రత్యక్ష ప్రసారాన్ని పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. రాజకీయాల్లో యువత పాత్ర, సమాజ మార్పుకు పవన్ కళ్యాణ్ అందిస్తున్న పిలుపును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. జనసేనాని ఆశయాలకు అనుగుణంగా ఆడంబరాలకు పోకుండా ప్రజాసేవే లక్ష్యంగా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విచ్చేసిన ప్రజలకు, కార్యకర్తలకు, పాదచారులకు విరివిగా అన్నదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ స్థాయిల నాయకులు, జనసైనికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించిన**

## సోమల హైస్కూల్ విద్యార్థులు

**సోమల,సంక్షేమ సాక్షి,** రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు, వెండి కాంస్య పథకాలు సాధించినట్లు హెచ్.ఎం హేమ సుధాకర్ తెలిపారు. ఆక్స్ ఫర్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్,రేణిగుంట నందు రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు రాష్ట్ర రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి . ఈ పోటీలకు రాష్ట్రంలోని 28 జిల్లాల క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలలో అండర్



17 సైక్లింగ్, డబుల్ అండర్ మరియు ఎండురెన్స్ విభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సోమలలో 10 వ తరగతి చదువుచున్న విద్యార్థులు షేక్ మహమ్మద్ రియాన్ ఏండ్యూరెన్స్ లో భాగంలో బంగారు పతకం మరియు సైక్లింగ్ విభాగంలో వెండి పతకం, సత్తెనపల్లి రఘునందన్ సైక్లింగ్ విభాగంలో బంగారు పతకం మరియు డబుల్ అండర్ బంగారు పతకం, సయ్యద్ హుసేఫ్ సైక్లింగ్ విభాగంలో కాంస్య పథకం మరియు డబుల్ అండర్ విభాగంలో కాంస్య పథకం సాధించారని పిడి కరుణానిధి తెలిపారు . ఈ ముగ్గురు క్రీడాకారులు ఇదివరకే రెండు రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఆ అనుభవం ఈ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ క్రీడా పోటీల్లో బంగారు, వెండి,కాంస్య పథకాలను సాధించేందుకు దోహదపడ్డాయి. క్రీడల్లో ఆసక్తి చూపుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని మరియు ఈ క్రీడలు విద్యార్థుల యొక్క శారీరక, మానసిక ఆరోగ్యానికి మరియు ఉజ్వల భవిష్యత్తుకి దోహదపడతాయని పీడీ తెలిపారు.విద్యార్థి ఎంపిక పట్ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు . మరింత మంది ఇలాంటి ప్రతిభ కనపరిచాలని ఆకాంక్షించారు.


## అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్..

**బిఎస్ఎన్ఎల్ జిల్లా అడ్వైజర్ కమిటీ మెంబర్ ఎస్ ఏ కరీముల్లా...**

**మాజీ కౌన్సిలర్ షబానా నివాస గృహానికి వెళ్లిన..**

**రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి..**

**మదనపల్లె సంక్షేమ సాక్షి :** మదనపల్లి పట్టణం, శేషు మహల్ థియేటర్ సమీపంలో వున్న అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్, బిఎస్ఎన్ఎల్ జిల్లా అడ్వైజర్ కమిటీ





మెంబర్ ఎస్ ఏ కరీముల్లా, మాజీ కౌన్సిలర్ షబానా నివాస గృహానికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెళ్లారు. బుధవారం కరీముల్లా ఇంటికి వెళ్లిన ఎంపీను వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. వారి కుటుంబ సభ్యులతో ఎంపీ కొద్దిసేపు రాజకీయంగా చర్చించారు. ముస్లిం మైనార్టీ వర్గంలో కరీముల్లాకు ఎంతో ఆదరణ, గుర్తింపు ఉంది. వైసీపీ తరఫున రెండు పర్యాయాలు తన తల్లి, భార్య గెలుపొందారు. వార్డులో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారు. మళ్లీ వీరి కుటుంబ సభ్యులు కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచే సత్తా ఉంది. ఇలాంటి ప్రజాదరణ కలిగిన కరీముల్లా ఇంటికి ఎంపీ మిథున్ రెడ్డి వెళ్లడంతో ఆ ప్రాంతమంతా జన సందడి నెలకొంది. వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎంపి ఫోటోలు దిగారు. పలు రకాల పండ్లు, స్వీట్స్, తినుబండారాలను అతిథిలకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ దండాల రవిచంద్ర రెడ్డి,వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలో మైనారిటీ సెల్ అధ్యక్షుడిపై

# వేటు డిమాండ్

**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ అధిష్ఠానానికి ఫిర్యాదు**

**ఉదయగిరి సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** ఉదయగిరి నియోజకవర్గ వైసీపీలో రాజకీయ వేడి రాజుకుంది. నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మూర్తుజా హుస్సేన్‌పై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతు న్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పార్టీ తరఫున విధులు నిర్వహిస్తున్న బూత్ లెవెల్ ఏజెంట్లను మూర్తుజా హుస్సేన్ బెదిరిస్తూ, అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా వైసీపీ నాయకులపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారనే విషయాలు కూడా తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూర్తుజా హుస్సేన్‌పై తక్షణమే చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోరారు. ఈ ఫిర్యాదుతో ఉదయగిరి నియోజకవర్గ వైసీపీలో అంతర్గత రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

## వైఎస్ఆర్ ఆశయాలు సాధించే

# ఏకైక నేత జగన్

**ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో చెరగని ముద్ర**

**వైసీపీ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం**

**రాజమహేంద్రవరం సెప్టెంబరు 02 సంక్షేమ సాక్షి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను సాధించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు వైఎస్





జగన్‌మోహన్‌రెడ్డి అని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి మార్గాని భరత్‌రామ్ అన్నారు. వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా వివిల్ పురంలోని వైసీపీ సిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరత్‌రామ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. తండ్రి ఆశయాల కోసం పార్టీ స్థాపించి జగన్‌మోహన్‌రెడ్డి కూడా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. రాష్ట్రంలో పేదలకు 30 లక్షల ఇళ్ల పట్టాలు అందించిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని భరత్‌రామ్ విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చంద్రబాబుకు, టీడీపీ సైకిల్ గుర్తుకు ఎందుకు ఓటేయాలో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆధ్వర్యంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం రావడం గర్వకారణమన్నారు. పేదల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరించేవారని గుర్తు చేశారు. అటువంటి మహానాయకుడిని మళ్లీ చూడలేమని, ఆయన బాటలో నడుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, ఏపీ గ్రీనింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్, వైసీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో భరత్‌రామ్ పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొబ్బరికాయల మార్కెట్ వద్ద వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం మోరంపూడి జంక్షన్, కోటగుమ్మం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

**5 వేల బైక్‌లతో భారీ ర్యాలీ.. 50 కేజీల కేక్ కట్ చేసిన జనసేన శ్రేణులు**

**తూర్పుగోదావరి /సీతానగరం సెప్టెంబరు 02 సంక్షేమ సాక్షి:** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను సీతానగరం, కోరుకొండ మండలాల్లో జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సీతానగరం నుంచి పార్టీ






సీనియర్ నాయకుడు మట్ట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 200 బైక్‌లతో ర్యాలీగా బయలుదేరి కోరు కొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకున్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పవన్ కల్యాణ్ ఆయురా రోగ్యాలతో ఉండా లని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం సుమారు 5 వేల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలు, పవన్ కల్యాణ్ చిత్రాలతో అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడంతో కోరుకొండలో సందడి నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ 50 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గంతో పాటు కోరుకొండ, సీతానగరం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలాభివృద్ధికి ప్రజాప్రతినిధుల సేవలు చిరస్మరణీయం

**చివరి సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం...అభివృద్ధి ప్రగతిపై శాఖల వారీగా సమీక్ష**

**మండలాభివృద్ధి లక్ష్యంగా అధికారుల సమన్వయంతో ముందడుగు...సేవలకు సత్కారం.. అభివృద్ధిపై సమీక్ష**

**చిప్పగిరి సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:**







మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతిని సభ్యులకు వివరించారు. పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖతో పాటు ఇతర శాఖల అధికారులు సమావేశానికి హాజరై తమ శాఖల పనితీరుపై సమగ్ర నివేదికలను సమర్పించారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు, టీకాల కార్యక్రమం, విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలను వైద్యశాఖ అధికారులు వివరించారు. అలాగే మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహిస్తున్న బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సంబంధిత అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అందించిన సహకారాన్ని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పాలకవర్గానికి సంబంధించిన చివరి సర్వసభ్య సమావేశం కావడంతో, మండల అభివృద్ధికి తమ వంతు సేవలందించిన ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వారికి శాలువాలు కప్పి, పూలదండలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అల్లా బకాష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు తమ పదవీకాలంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే మండల అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు అందరూ కూడా రాజకీయ పార్టీల ఒత్తిడిలకు తలగకుండా, గ్రామాలతోపాటు అభివృద్ధి చేసుకుంటూ వెళ్లాలని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు,వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

**కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.. 5 వేల బైక్‌లతో భారీ ర్యాలీ**

**50 కేజీల భారీ కేక్ కట్ చేసిన జనసేన నాయకులు**

**తూర్పుగోదావరి/కోరుకొండ సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని



రాజానగరం నియోజకవర్గం కోరు కొండలో జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో కోరుకొండ శ్రీ




లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వ హించి, పవన్ కల్యాణ్ ఆయురా రోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేసేలా స్వామివారి ఆశీస్సులు అందించాలని కోరుకున్నారు. అనంతరం సుమారు 5 వేల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలు, పవన్ కల్యాణ్ చిత్రాలతో అభిమానులు, కార్యకర్తలు ఉత్సా హంగా పాల్గొనడంతో కోరుకొండ ప్రధాన రహదారులు సందడిగా మారాయి. ర్యాలీతో మండలంలో పండగ వాతావరణం నెలకొంది. జనసేన సీనియర్ నాయకుడు, ఆవ భూముల పోరాట యోధుడు డాక్టర్ అడపా శ్రీను ఆధ్వర్యంలో 50 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గంతో పాటు కోరుకొండ, సీతానగరం మండలాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్‌లు నిర్వహించారు.

## వైఎస్సార్ ఆశయ సాధనకు

# కృషి చేయాలి

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు.. పేదల సంక్షేమమే ఆయన పాలనకు ప్రాధాన్యం**

**రాజమహేంద్రవరం సెప్టెంబరు 02 సంక్షేమ సాక్షి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహానేత అని కాంగ్రెస్ పార్టీ నాయకులు





కొనియాడారు. వైఎస్సార్ 17వ వర్ధంతిని పురస్క రించుకుని రాజమహేం ద్రవరం ఏపీ పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లా డుతూ వైఎస్సార్ పాలనలో పేదల విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత లభించిందన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపో యాయని తెలిపారు. రైతులు, పేదలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ షర్మిలారెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో మళ్లీ స్వర్ణయుగం వస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీసీసీ క్రీడా విభాగం చైర్మన్ జీవీవీఎస్ కమలాకరరావు, రాజమండ్రి పార్లమెంట్ సమన్వయకర్త టీకే విశ్వేశ్వరరెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాజీపురం కొట్టాల గ్రామ శివారులో జూదంపై పోలీసుల దాడి

**ఏడుగురు పట్టివేత.. రూ.32,250 నగదు, ఐదు వాహనాల స్వాధీనం**

**చిప్పగిరి సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** మండలంలోని ఖాజీపురం కొట్టాల గ్రామ శివారులో నిర్వహిస్తున్న జూదంపై







చిప్పగిరి ఎస్ఐ సివి నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.32,250 నగదుతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం అందడంతో చిప్పగిరి ఎస్ఐ సివి నరసింహులు తన సిబ్బందితో కలిసి ఖాజీపురం కొట్టాల గ్రామ శివారు ప్రాంతంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే అక్కడ దాడి చేశారు. పోలీసుల దాడితో జూదరులు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, పోలీసులు వారిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు పురుషులతో పాటు ఒక మహిళను పోలీసులు పట్టుకున్నారు. మొత్తం ఏడుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.32,250 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా జూదం నిర్వహణకు, అక్కడికి చేరుకునేందుకు ఉపయోగించినట్లు గుర్తించిన మూడు మోటార్‌సైకిళ్లు, ఒక స్కూటీ, ఒక ఆటోను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు. జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా జూదం, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చిప్పగిరి మండలంలో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జూదం, మద్యం అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక
గురువారం 03 సెప్టెంబర్, 2026

## ఘనంగా వైఎస్ఆర్
# 17వ వర్ధంతి వేడుకలు

**చిప్పగిరి అంబేద్కర్ కూడలిలో నివాళులు అర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు**

**చిప్పగిరి సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మండల



కేంద్రమైన చిప్పగిరిలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్సీపీ చిప్పగిరి మండల కన్వీనర్ ఉనేబాదు మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూటూరు మారయ్య, చిప్పగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు జూటూరు హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి దివంగత మహానేతకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూటూరు మారయ్య మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. రైతులు, నిరుపేదలు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు ఇలా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్ర ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆయన ఎంతో మేలు చేశారని తెలిపారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా పరిపాలన సాగించిన మహానేత వైఎస్ఆర్ ఆశయాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఉనేబాదు మల్లికార్జున మాట్లాడుతూ, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వైఎస్సార్సీపీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం వైఎస్ఆర్ చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అదేవిధంగా అదేవిధంగా జూటూరు హేమలత మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కాకుండా ప్రజల మధ్య ఒక సాధారణ వ్యక్తిగా మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకున్న అరుదైన నాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ ఉపాధ్యక్షులు బెల్డోన ఓబులేష్, చిప్పగిరి మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, వైఎస్ఆర్సిపి మాజీ మండల కో కన్వీనర్ లోక్నాథ్, ఎంపీటీసీ లు సుంకన్న, భీమలింగ, రామదుర్గం మాజీ సర్పంచ్ ఈరన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నెట్టికంటయ్య,వైఎస్సార్సీపీ నాయకులు నాగప్ప, దామోదర, కొండా శేఖర్, శేకన్న,రామచంద్ర, జయన్న, వెంకటేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు
# పరిష్కరించాలి

**నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం తప్పదు: పీఆర్టీయూ**

**నంద్యాల సెప్టెంబరు 02సంక్షేమ సాక్షి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా జాప్యం చేయకుండా పరిష్కరించాలని పీఆర్టీయూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఆత్మకూరు మండలంలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు





కార్యక్రమాన్ని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి. ప్రదీప్ కుమార్, జి. హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ 11వ పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు పూర్తయినా 12వ పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. తక్షణమే 12వ పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, నివేదిక సమర్పించే వరకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల డీఏలను విడుదల చేయడంతో పాటు డీఏ బకాయిలు, 11వ పీఆర్సీ బకాయిలు, సరెండర్ సెలవు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి 2004 సెప్టెంబరు 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి శాశ్వత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని నాయకులు కోరారు. లేనిపక్షంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను ఐక్యం చేసి ఉద్యమాన్ని చేపడతామని సయ్యద్ చాంద్ బాష స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు పి. నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, డి. రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహేశ్వరరావు, ఖాజా, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కపల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు.. బైక్ ర్యాలీ, సేవా కార్యక్రమాలు

**నూజివీడు/లోపూడిసెప్టెంబర్ 02సంక్షేమ సాక్షి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను చెక్కపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు ఎం. సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. తదుపరి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముసునూరులోని బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు స్వీట్లు, చాక్లెట్లు, బిస్కెట్లు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు అందజేశారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జనసేన పార్టీ యువజన విభాగాన్ని ఆవిష్కరించి, దాని లక్ష్యాలు, ఉద్దేశాలు, భవిష్యత్ కార్యాచరణను పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు





వివరించారని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు యువజన విభాగం కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చల్లగుళ్ల మల్లిబాబు, పులిబళ్ళ రాజా, చేపూరి నాగ శ్రీనివాసరావు, పంది మల్లికార్జునరావు, కోటగిరి మురళీమోహన్, బొలికొండ రాటాలు, పానిగంటి కృష్ణ, పానిగంటి నాగరాజు, అత్తిలి రాటాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

### వైఎస్సార్ విగ్రహానికి నివాళులు.. అనంతరం అన్నదానం

**సైదాపురం సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** జిల్లా లోని వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి







డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ పాదముద్రలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని, పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి కార్యక్రమాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను సకాలంలో అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్ ప్రజా సంక్షేమ మార్గాన్ని ప్రస్తుత పాలకులు అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో సైదాపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ వైకుంఠం సాయి శ్రీరాములుకు ఘన స్వాగతం

**తెదేపా మండల నాయకుల శుభాకాంక్షలు**

**దేవనకొండ సెప్టెంబర్ 02సంక్షేమ సాక్షి:** ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ దంపతుల పెద్ద కుమారుడు ఎన్ఆర్ఐ వైకుంఠం సాయి శ్రీరాములు అమెరికా నుంచి స్వదేశానికి వచ్చిన సందర్భంగా దేవనకొండ మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఆలూరులోని వైకుంఠం జ్యోతి నివాసంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు సాయి శ్రీరాములును సత్కరించి, ఆయన రాకపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ మల్లేపల్లి రంగుడు, సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, సురేంద్ర గౌడ్, సురేంద్ర నాయుడు, వన్నూరప్ప, అలారుదిన్నె విజయ్ కుమార్, దినకర్, మాధవకృష్ణ, గిడ్డయ్య, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
# జన్మదిన వేడుకలు

**పలు సేవా కార్యక్రమాలు పల్లె గ్రామాల్లో పుట్టినరోజు సందడి శుభాకాంక్షలు**

**కోనసీమ/కొత్తపేట సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కొత్తపేట నియోజకవర్గంలో కూటమి శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు, యువ నాయకుడు బండారు సంజీవ్, ఆకుల రామకృష్ణలు అభిమానుల కోలాహలం నడుమ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆకట్టుకున్న సేవా కార్యక్రమాలు జన్మదినం సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. నిరుపేదలకు, బాటసారులకు ఉచిత అన్నసమారాధన నిర్వహించి అన్నప్రసాదం అందజేశారు. రూ.6 కోట్ల నిధులపై కృతజ్ఞతలు ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ









సమగ్ర అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశేష సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రానికి వెళ్లే కీలకమైన 'రావులపాలెం--వాడపల్లి ఏటిగట్టు రహదారి'ఆధునీకరణకు సుమారు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు పవన్ కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియోజకవర్గ సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉప ముఖ్యమంత్రి సహకారంతో కొత్తపేటను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధార్మిక చైతన్యంతో సమాజంలో ధర్మజ్యోతి వెలగాలి

### ఘనంగా ధార్మిక చైతన్య దీపనం.. వైభవంగా మహా చండీయాగం

**కర్నూలు సెప్టెంబర్ 02 సంక్షేమ సాక్షి:** ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్యం, సనాతన ధర్మ విలువలను ప్రజల్లో పెంపొందించాలనే సంకల్పంతో వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 'ధార్మిక చైతన్య దీపనం' పేరుతో హిందూ ధార్మిక సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన యాగశాలను ప్రారంభించి మహా చండీయాగం, చతుర్ద్వార పూజ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారణాసికి చెందిన ప్రముఖ పండితులు, యాజ్ఞికులు డాక్టర్ సోమయాజులు ఆధ్వర్యంలో యాగ కార్యక్రమాలు జరగగా, ఆలయ అర్చకులు శ్రీమాన్ పెరంబదూర్ శ్రీకాంత్ స్వామి తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ధార్మిక సమ్మేళనాన్ని అఖిలాంధ్ర సాధుపరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య పరమాత్మ నందగిరి స్వామీజీ ఆశీర్వచనంతో ప్రారంభించారు. తోట్లపల్లి అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు విరజానంద స్వామీజీ మాట్లాడుతూ హైందవ సంస్కృతి దేశానికి జీవనాడి వంటిదని, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. డాక్టర్ సోమయాజులు మాట్లాడుతూ కులభేదాలను విస్మరించి భారతీయులంతా ఐక్యంగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. యువత దేశంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకుని





జాగరూకతతో వ్యవహరించాలని రాష్ట్ర యువ విభాగ సాధుసంతు అధ్యక్షులు నిత్యతృప్త దాస్ స్వామీజీ సూచించారు. ఇస్కాన్ ధర్మ ప్రచారకులు రఘునందన్ సేవక్ దాస్‌జీ గురువు, సాధువు, శాస్త్రాల ప్రాధాన్యతను వివరించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాధ్యక్షులు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మరక్షణలో స్త్రీశక్తి కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి, మారం నాగరాజుగుప్తా, తుమ్మేపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ఆలయ ట్రస్టీ ముక్కా అశ్వినికీర్తి తదితరులు పాల్గొన్నారు. డోన్ పట్టణంతో పాటు నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ధార్మిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పూర్ణాహుతిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన సాధుసంతులు, అతిథులను వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పాతాళం సుబ్బారావు--రజినీ, శ్రీనివాసులు దంపతులు ఘనంగా సన్మానించారు. పాతాళం సుబ్బారావు అందిస్తున్న ధార్మిక సేవలను వక్తలు కొనియాడారు. ప్రముఖ ధార్మిక ప్రవచకులు, కవయిత్రి, తెలుగు పండితులు డాక్టర్ కర్నాటి చంద్రమౌళి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# రైతులపై వైసీపీకి ప్రేమ.. ఎన్నికల వేళేనా?

**నీటి రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టొద్దు.. కూటమి పాలనలో 36 ప్రాజెక్టులకు నీరు: మంత్రులు, ఎమ్మెల్యేలు**

**నంద్యాల బ్యూరో ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం వైసీపీ రైతుల పేరుతో నీటి రాజకీయాలు చేస్తోందని మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్తా జయసూర్య ధ్వజమెత్తారు. నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌తో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దూరదృష్టితో పట్టిసీమను పూర్తి చేసి రాయలసీమకు నీరందించారని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 36 ప్రాజెక్టులకు నీరందిస్తున్నామని, ప్రాజెక్టుల కోసం రూ.12,400 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఫరూక్ మాట్లాడుతూవర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ




వినియోగిస్తున్నామని తెలిపారు. బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూగత వైసీపీ ప్రభుత్వంలో రిజర్వాయర్లలో నీరు ఉన్నప్పటికీ రైతులకు అందించలేదని విమర్శించారు. సీఎం సూచనలతో ముందుగా ప్రధాన రిజర్వాయర్లను నింపి, అనంతరం చెరువులు, కుంటలకు నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గౌరు చరితారెడ్డి మాట్లాడుతూవైసీపీ హయాంలో ప్రాజెక్టుల కోసం పెద్దగా నిధులు ఖర్చు చేయకుండా ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనుమతులు లేకున్నా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.900 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్నారని ఆరోపించారు. కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ హంద్రీ--నీవా ద్వారా ప్రాంతంలోని చెరువులు, కుంటలను నింపి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. గిత్తా జయసూర్య మాట్లాడుతూపనిలేకే వైసీపీ నేతలు ప్రాజెక్టులు, రిజర్వాయర్ల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో అలగనూరు రిజర్వాయర్‌ను పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. పట్టిసీమ, హంద్రీ--నీవా, గోరుకల్లు, అవుకు, గండికోట తదితర ప్రాజెక్టుల ద్వారా రాయలసీమకు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నేతలు తెలిపారు. వైసీపీ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మబోరని స్పష్టం చేశారు.

## అన్నప్రసాదానికి రూ.1.01 లక్షల విరాళం

**శ్రీశైలం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద



వితరణ పథకానికి సికింద్రాబాద్‌కు చెందిన పి. ఈశ్వర చారి రూ.1,01,116 విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని సహాయ కార్య నిర్వహణాధికారి యం. ఫణిధరప్రసాద్‌కు అందజేశారు. దాతకు దేవస్థానం తరపున రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందించారు.

## మతం మారితే.. ఎస్సీ రక్షణకు దూరమే!

**మతం మారిన వ్యక్తికి అట్రాసిటీ చట్టం వర్తించదు.. మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు**

**చెన్నై, సెప్టెంబర్ 02:** మతం మారిన తర్వాత ఎస్సీ హోదాను ఆధారంగా చేసుకుని ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టం కింద రక్షణ పొందలేరని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ ఆది ద్రావిడ వర్గానికి చెందిన తేని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుడు తనను కులం పేరుతో దూషించడంతో పాటు మరో పాఠశాలకు బదిలీ చేశారని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కరస్పాండెంట్‌పై తాను చేసిన ఫిర్యాదుపై పోలీసులు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ఆయన కోరారు. దీనిపై జస్టిస్ విక్టోరియా గౌరి నేతృత్వంలోని మదురై ధర్మాసనం విచారణ చేపట్టింది. 1950 నాటి రాజ్యాంగ (ఎస్సీ) ఉత్తర్వుల ప్రకారం హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందినవారినే ఎస్సీలుగా పరిగణిస్తారని ధర్మాసనం పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత ఎస్సీ హోదా ఆధారంగా అట్రాసిటీ చట్టం కింద రక్షణ, ఇతర ప్రయోజనాలు కోరడం సాధ్యం కాదని స్పష్టం చేసింది.వేరే మతాచారం ప్రకారం జీవిస్తూ.. చట్టపరంగా దళితులకు కల్పించే ప్రయోజనాలను కోరడం సరికాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేసింది.

## శ్రీశైలంలో విశేష పూజలు

**సాక్షిగణపతి, సుబ్రహ్మణ్య, జ్వాలా వీరభద్రస్వాములకు ప్రత్యేక అభిషేకాలు**

**శ్రీశైలం ప్రతినిధి, సెప్టెంబరు 2 (సంక్షేమ సాక్షి న్యూస్):** శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం సాక్షిగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, జ్వాలా వీరభద్రస్వామివార్లకు విశేష పూజలు





నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల సుఖశాంతుల కోసం అర్చకులు ప్రత్యేక సంకల్పాలు పఠించారు. సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలు, ఫలోదకాలు, హరిద్ర, గంధ, పుష్ప, కలశోదకాలు, శుద్ధజలంతో అభిషేకం చేసి పుష్పార్చన, నివేదన నిర్వహించారు. షష్ఠిని పురస్కరించుకుని సుబ్రహ్మణ్యస్వామివారికి మహాగణపతి పూజ అనంతరం పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేకం, అర్చన, స్తోత్ర పారాయణం చేపట్టారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని సంకల్పించారు. ప్రదోష సమయంలో జ్వాలా వీరభద్రస్వామివారికి పంచామృతాలు, ఫలోదకాలు, గంధ, భస్మ, పుష్ప, బిల్వ, హరిద్రోదకాలు, మల్లికాగుండం శుద్ధజలంతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు.

### ఈరన్న స్వామి సన్నిధిలో...
## ప్రముఖుల సందడి

**ప్రత్యేక పూజలు చేసిన టీజీ వెంకటేష్ దంపతులు..**

**ఎరిగేరి నుంచి పాదయాత్రగా వచ్చిన గుడిసె కృష్ణమ్మ**

**కర్నూలు ప్రతినిధి/ఉరుకుంద,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** ఉరుకుంద శ్రీలక్ష్మీ నరసింహ ఈరన్న స్వామివారి సన్నిధిలో బుధవారం ప్రముఖుల సందడి నెలకొంది. మాజీ రాజ్యసభ సభ్యుడు, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ కమిషనర్ కే. వాణి స్వామివారి




విశిష్టత, శ్రావణ మాస ఉత్సవాల ప్రత్యేకతను వారికి వివరించారు.మరోవైపు టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఎరిగేరి గ్రామం నుంచి పాదయాత్రగా ఉరుకుంద చేరుకున్నారు. ఈరన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కే. వాణి ఆమెకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకుడు రాఘవేంద్ర శెట్టి, టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, టీడీపీ కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధితో జిల్లా ఆర్థిక ప్రగతి

**పర్యాటకుల రాక పెంచేలా కార్యాచరణ రూపొందించాలి: కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల కలెక్టరేట్ ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** జిల్లాలోని పర్యాటక, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకుల రాకను పెంచడం ద్వారా జిల్లా జీడీపీ వృద్ధికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.



ప్రాంతీయ పర్యాటక అధికారి ఓబులమ్మ, జిల్లా పర్యాటక అధికారి సునీల్ కన్నా పాల్గొన్నారు.ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పర్యాటక అవకాశాలను గుర్తించి ప్రాంతాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కొలిమిగుండ్ల, సంగమేశ్వరం, సూర్యనారాయణ స్వామి ఆలయం, నందికొట్కూరు తదితర ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. సూర్యనంది క్షేత్రంలో రూ.3--3.50 లక్షలతో చేపట్టిన లైటింగ్ పనులు పూర్తయ్యాయని, మరుగుదొడ్ల పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. పర్యాటక ప్రాంతాల వివరాలు, చారిత్రక ప్రాధాన్యత, సౌకర్యాలను తెలియజేసే క్యూఆర్ కోడ్‌లు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల పనులను 10 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్ధేశ్వరంలో హెల్త్ రిసార్ట్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని, కార్తీక మాసంలో నంది ఉత్సవాల నిర్వహణకు సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలని జిల్లా పర్యాటక అధికారిని ఆదేశించారు.

### టీటీడీ డిప్యూటీ ఈవో ఇంట్లో
## ఏసీబీ సోదాలు

**ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై దర్యాప్తు..**

**2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండి గుర్తింపు**

**తిరుపతి ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో మెండు లోకనాథం నివాసం, ఆయన బంధువుల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై కేసు నమోదు చేసి ఈ తనిఖీలు చేపట్టారు.తిరుపతి పెదకాపు లేఅవుట్‌లోని లోకనాథం, ఆయన ఇద్దరు బావమరుదుల ఇళ్లు, ఏర్పేడు మండలంలోని సోదరుడి నివాసం, తిరుమలలోని ఆయన కార్యాలయంలో ఏసీబీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల పత్రాలను పరిశీలిస్తున్నారు.ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలోని బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. తనిఖీల్లో లోకనాథం ఇంట్లో 2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండి, ఇతర విలువైన వస్తువులను గుర్తించినట్లు సమాచారం. తిరుపతి ఎన్జీవీనగర్‌లోని ఎస్‌బీఐ శాఖలో ఉన్న ఆయన లాకర్‌ను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. లోకనాథం పేరిట రూ.50--60 లక్షల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం.సోదాలు ప్రారంభమైన సమయంలో లోకనాథం తిరుమల శ్రీవారి ఆలయంలో విధుల్లో ఉన్నట్లు తెలిసింది.

## అంగన్వాడీల్లో 55 పోస్టులు

**3 కార్యకర్తలు.. 52 ఆయాలు...18 నుంచి 35 ఏళ్ల మహిళలకు అవకాశం**

**నంద్యాల సిటీ ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** జిల్లాలోని ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 3 అంగన్వాడీ కార్యకర్తలు, 52 ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జి. రాజకుమారి, ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవి తెలిపారు.10వ తరగతి ఉత్తీర్ణులై, 2026 జూలై 1 నాటికి 21 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న వివాహిత మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల్లో 18 ఏళ్లు నిండిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు.వయసు, కులం, వివాహం, విద్యార్హత, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్, రేషన్‌కార్డు నకళ్లను జత చేయాలి. దివ్యాంగులు పీహెచ్ ధ్రువీకరణ పత్రం, వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. ఈ నెల 5 నుంచి 18వ తేదీ వరకు సంబంధిత సీడీపీవో కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలి.

### చిన్న విగ్రహాలతో వినాయక చవితి
## నిర్వహించండి

**నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా సహకరించాలి.. నిర్వాహకులకు కలెక్టర్ డా. సిరి సూచన**

**కర్నూలు కలెక్టరేట్ ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి వనరులకు ఇబ్బంది కలగకుండా ఉత్సవ కమిటీలు సహకరించాలని కలెక్టర్ డా. సిరి కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో గణేశ్ చతుర్థి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల



అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.విగ్రహాల నిమజ్జనం కోసం తాగునీటిని వినియోగించడం సాధ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నన్నూరు టోల్‌ప్లాజా, తాడకనపల్లె, ఉలిందకొండ ప్రాంతాల్లోని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ, గార్గేయపురం చెరువుల్లో నిమజ్జనం చేయాలని సూచించారు.పెద్ద విగ్రహాల నిమజ్జనంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున సాధ్యమైనంత వరకు చిన్న విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు ఎస్పీ హుసేన్‌పీరా, డీఆర్వో వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని శాఖలూ ఏ-ప్లస్ సాధించాలి

**పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో టాప్-15లోపు ఉండాలి: కలెక్టర్ డా. ఏ.సిరి**

**కర్నూలు కలెక్టరేట్ ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో అన్ని శాఖలు లక్ష్యాలను సాధించి ఏ-ప్లస్ గ్రేడ్ పొందాలని కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో శాఖల వారీగా కేపీఐ, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షించారు. వెనుకబడిన అంశాలను గుర్తించి మెరుగుపర్చాలని, ప్రజాభిప్రాయ సేకరణకు క్యూఆర్ కోడ్లను



సమర్థంగా వినియోగించాలని సూచించారు. మైనర్ మినరల్ ఉత్పత్తి, ఆదాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. 15వ ర్యాంక్ కంటే వెనుకబడిన శాఖలు మెరుగుదల చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. సమావేశంలో సిపిఓ భారతి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, డ్వామా పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డీఎంహెచ్ఓ డా. కామేశ్వరప్రసాద్, డీఎస్‌హెచ్ఎస్ డా. జవుల్లా, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డీటీసీ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**నంద్యాల ప్రతినిధి/బనగానపల్లె,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి ప్రొద్దుటూరుకు చెందిన సుబ్బా నరసయ్య కుటుంబం రూ.25 వేల విరాళం అందించింది. నరసయ్య తండ్రి కీ.శే. సుబ్బా నరసన్న జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని సమర్పించారు. నరసయ్య, ఆయన ధర్మపత్ని ఝాన్సీరాణి, కుటుంబ సభ్యులు డెవలప్‌మెంట్ కమిటీ




చైర్మన్ పి.వి. కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జునరెడ్డి సమక్షంలో అర్చక వేదపండితులకు రూ.25 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

# జనహృదయాల్లో చెరగని ముద్ర.. వైఎస్సార్

**మంత్రాలయంలో ఘనంగా 17వ వర్ధంతి వేడుకలు.. పలు గ్రామాల్లో నివాళులు**

**మంత్రాలయం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మంత్రాలయంలో వైఎస్సార్ 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.




రాఘవేంద్ర సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ అనేక పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. రచ్చుమర్రి, రాంపురం, తుంగభద్ర, మాలపల్లి, సుంకేశ్వరి తదితర గ్రామాల్లోనూ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు భీమయ్య, హోటల్ పరమేష్, కురువ మల్లికార్జున, పులకుక్క రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక

గురువారం 03 సెప్టెంబర్, 2026

# న్యాయవాదుల హక్కుల కోసం సమరమే!

**ఆర్‌పీసీ లీగల్ సెల్ చైర్మన్‌గా చెంగలశెట్టి వెంకట సత్యనారాయణ**

**రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాల్లో లీగల్ సెల్ కమిటీల ఏర్పాటు**

**రూ.30 లక్షల వరకు వైద్యం.. 500 గజాల ఇంటి స్థలం.. 50 శాతం విద్యా రాయితీ కోసం డిమాండ్**

**గుంటూరు ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** న్యాయవాదుల సంక్షేమం, వృత్తి భద్రత, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్‌పీసీ) ఆంధ్రప్రదేశ్ లీగల్ సెల్ చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది, మాజీ గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంగలశెట్టి వెంకట సత్యనారాయణ నియమితులయ్యారు. పార్టీ అధినేత మేడా శ్రీనివాస్ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి పంగులూరి బుచ్చిబాబు ఆయన నియామకాన్ని ప్రకటించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ.. న్యాయవాదుల వృత్తిపరమైన భద్రత, ఆర్థిక భరోసా, కుటుంబ సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదుల మేధస్సు, శ్రమతో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతున్నప్పటికీ, వారి సంక్షేమం, భద్రతకు తగిన ప్రాధాన్యం లభించడం లేదని పేర్కొన్నారు.


చెంగలశెట్టి వెంకట సత్యనారాయణ, చైర్మన్: ఏపి లీగల్ సెల్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..

**న్యాయవాదుల సంక్షేమానికి కీలక డిమాండ్లు:** న్యాయవాదులు, వారి కుటుంబాలకు రూ.30 లక్షల వరకు ఉచిత ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక న్యాయవాదులకు నామమాత్రపు ధరకు 500 చదరపు గజాల ఇంటి స్థలం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే న్యాయవాదులకు టోల్‌ప్లాజాల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

**ప్రతి కోర్టులో లీగల్ సెల్:** రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాల్లో ఆర్‌పీసీ లీగల్ సెల్ కమిటీలను ఏర్పాటు చేయడమే తన ప్రధాన కార్యాచరణలో భాగమని వెంకట సత్యనారాయణ తెలిపారు. ప్రతి కోర్టు పరిధిలో న్యాయవాదుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. న్యాయవాదుల హక్కులు, వృత్తి స్వేచ్ఛ, సంక్షేమ పథకాల సాధన కోసం అవసరమైన స్థాయిలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. న్యాయవాదుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సమన్వయంతో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆర్‌పీసీ అధినేత మేడా శ్రీనివాస్, రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి పంగులూరి బుచ్చిబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా లీగల్ సెల్‌ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసి, న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కొత్త జిల్లాల్లో రోస్టర్.. '1' నుంచే!

**13 జిల్లాల్లో పాత రోస్టర్ కొనసాగింపు.. మరో 13 జిల్లాలకు కొత్త రోస్టర్**

**స్థానిక రిజర్వేషన్లు, క్యారీ ఫార్వర్డ్ ఖాళీలపై ప్రభుత్వం స్పష్టత**

**అమరావతి ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** రాష్ట్రపతి ఉత్తర్వులు--2025 అమలులో భాగంగా స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ, రోస్టర్ నిర్వహణ, ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. కొత్తగా ఏర్పడిన జిల్లాలు, పునర్వ్యవస్థీకరించిన కొన్ని జోన్లలో రోస్టర్ పాయింట్--1 నుంచే కొత్త సైకిల్ ప్రారంభం కానుంది. పాత జిల్లాలు, జోన్లలో ఇప్పటికే కొనసాగుతున్న రోస్టర్ సైకిల్ ఎక్కడ ముగిసిందో అక్కడి తదుపరి పాయింట్ నుంచే కొనసాగుతుంది.స్థానిక కేడర్ మారినప్పుడు కొత్త రోస్టర్ విధానం అమలు చేయాలని, ఈ నిబంధన ప్రమోషన్లలోని హారిజాంటల్ రిజర్వేషన్లకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు సంబంధించిన క్యారీ ఫార్వర్డ్ ఖాళీలను ముందుగా ఆయా రిజర్వుడ్ వర్గాలతోనే భర్తీ చేయాలి. పాత జిల్లాల విభజనతో ఏర్పడిన ఖాళీలను ఉద్యోగుల సంఖ్యాబలం ఆధారంగా కొత్త జిల్లాలకు కేటాయించనున్నారు. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలో ప్రత్యక్ష నియామకాలకు స్థానిక రిజర్వేషన్ నిబంధనలు వర్తిస్తాయి. మొత్తం ఖాళీల్లో 95 శాతం స్థానిక అభ్యర్థులకు కేటాయించి, మిగిలిన 5 శాతం పోస్టులను ఓపెన్ కాంపిటీషన్‌కు అందుబాటులో ఉంచనున్నారు. స్థానికతను రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే నిర్ణయిస్తారు. ఖాళీలను శాఖలు కేడర్, కేటగిరీ, రిజర్వేషన్ వారీగా గుర్తించి ఆర్థికశాఖ అనుమతి తర్వాత ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థలకు పంపాల్సి ఉంటుంది. 2025 డిసెంబరు 15 తర్వాత జరిగిన కొన్ని నియామకాలు, పదోన్నతులపై నిబంధనల మేరకు పునఃసమీక్ష, సర్దుబాటుకు అవకాశం కల్పించారు.కొత్త రోస్టర్ అమలయ్యే జిల్లాల్లో నంద్యాల, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, తిరుపతి జిల్లాలు ఉన్నాయి.

# రథంపై కొలువుదీరిన ప్రహ్లాదరాయులు

**అను మంత్రాలయంలో వైభవంగా మహారథోత్సవం.. భక్తులకు పీఠాధిపతి ఆశీర్వచనం**

**మంత్రాలయం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** శ్రీ రాఘవేంద్రస్వామి 355వ సప్తరాత్రోత్సవాల్లో భాగంగా తుంగభద్రలోని అను మంత్రాలయంలో బుధవారం



మహారథోత్సవం వైభవంగా జరిగింది. పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రహ్లాదరాయులను విశేషంగా అలంకరించిన మహారథంపై ఆశీనులను చేసి పూజలు, మహామంగళహారతి నిర్వహించారు. భక్తుల భక్తిశ్రద్ధల మధ్య మఠం చుట్టూ మహారథాన్ని ఊరేగించారు. పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం అందించి ఫలమంత్రాక్షితలు ప్రసాదించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ కుర్డి నాగేష్, అర్చకులు జీకే రాఘవేంద్రాచార్, పణీంద్రాచార్, శ్రీకాంత్ ఆచార్, జీకే ప్రకాష్ ఆచార్, సందీప్ ఆచార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో టికెట్లకు.. 'అధికారిక' దారే!

**దళారుల మాయలో పడొద్దు.. అనధికారిక సైట్లను నమ్మొద్దు**

**'మనమిత్ర', ఏపీ టెంపుల్స్ వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్: ఈఓ శ్రీనివాసరావు**

**శ్రీశైలం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనం, ఆర్జిత సేవలు, వసతి టికెట్ల విషయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు సూచించారు. దళారులు, అనధికారిక వెబ్‌సైట్లను నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని స్పష్టం చేశారు.దేవస్థానానికి సంబంధించిన సేవలు, దర్శనం, వసతి టికెట్ల బుకింగ్ కోసం ప్రస్తుతం అధికారిక aptemples.ap.gov.in వెబ్‌సైట్, 'మనమిత్ర గవర్నెన్స్' వాట్సాప్ నంబర్ 95523 00009 మాత్రమే వినియోగించాలని తెలిపారు. గతంలో ప్రైవేట్ సంస్థ సహకారంతో నిర్వహించిన వెబ్‌సైట్ సేవలను నాలుగేళ్లకు పైగా క్రితమే నిలిపివేశామని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు అనధికారికంగా టికెట్లు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్నారని, వారి మాటలు నమ్మవద్దని ఈఓ హెచ్చరించారు.




**త్వరలో ప్రత్యేక వెబ్‌సైట్...** తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైల దేవస్థానానికి ప్రత్యేక అధికారిక వెబ్‌సైట్‌ను రూపొందించే ప్రక్రియ కొనసాగుతోందని ఈఓ తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు.

# అన్నదానానికి ఏపీజీబీ అండ.. రూ.3 లక్షల విరాళం

**ఆరాధన మహోత్సవాల సందర్భంగా పీఠాధిపతికి చెక్కు**

**అందజేత.. ఆశీర్వదించిన సుభుదేంద్రతీర్థులు**

**మంత్రాలయం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్) :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జరుగుతున్న 355వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ) రూ.3 లక్షల విరాళం అందించింది. బుధవారం బ్యాంకు అధికారులు రూ.3 లక్షల చెక్కును పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులకు అందజేశారు. విరాళాన్ని స్వీకరించిన పీఠాధిపతి బ్యాంకు అధికారులకు ఫల మంత్రాక్షితలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏపీజీబీ చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, రీజినల్ మేనేజర్ టి. రమేష్, బ్రాంచ్ సీనియర్ మేనేజర్ బి. మంజునాథ్, ఫీల్డ్ ఆఫీసర్ అన్వేష్, కీర్తన, క్యాషియర్ శ్వేత, అరుణ్‌కుమార్, సిబ్బంది శేఖర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచ రథాలపై ప్రహ్లాదరాయులు.. కనుల పండువగా!

**సర్వ సమర్పణోత్సవంతో ముగిసిన రాఘవేంద్రస్వామి 355వ సప్తరాత్రోత్సవాలు**

**మంత్రాలయం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 355వ సప్తరాత్రోత్సవాలు బుధవారం సర్వ సమర్పణోత్సవంతో వైభవంగా ముగిశాయి. పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో చివరి రోజు వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం మూల బృందావనానికి నిర్మాల్య విసర్జన, పంచా మృతాభిషేకం, స్వర్ణ కవచ సమర్పణ, విశేష పుష్పాలంకరణ అనంతరం మహామంగళహారతులు నిర్వహించారు. సాయంత్రం సర్వ సమర్పణోత్సవంలో భాగంగా చెక్క, అశ్వ, గజ, సింహ, స్వర్ణ రథాలపై ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయులను ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అశేష భక్తజన సందోహం మధ్య శ్రీమఠం ప్రాకారంలో పంచ రథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఊంజల సేవా మండపంలో ఉత్సవమూర్తికి పూజలు, మంగళహారతి చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో మంత్రాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సహాయ మేనేజర్ ఐపీ నర సింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతిచార్, పీఆర్వో రాఘవేంద్ర పురానిక్, జేపీ ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.



# భక్తిగీతాలతో అలరించిన భజన బృందం

**శ్రీశైలం ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం, నిత్య కళారాధనలో భాగంగా బుధవారం సాయంత్రం నల్గొండకు చెందిన




కోదండ రామ భజన బృందం భక్తి కార్యక్రమం నిర్వహించింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళా రాధన వేదికపై గణపతి ప్రార్థనతో పాటు శ్రీశైల శిఖరాగ్రవాస, శంభో మహేష, దేవదేవా, సాంబశివా తదితర భక్తిగీతాలు, అష్టకాలను ఆలపించారు. ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ధర్మపథం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం తెలిపింది.

# పాఠశాల పనుల నమోదులో నిర్లక్ష్యం సహించం!

**పూర్తయిన పనుల వివరాలు వెంటనే నమోదు చేయాలి: కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల కలెక్టరేట్ ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తయిన మౌలిక వసతుల పనుల వివరాలను నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. 'మన బడి--మన భవిష్యత్తు' పనుల పురోగతిపై బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.పాఠశాలల్లో పూర్తయిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మూడు వైపుల నుంచి స్పష్టమైన ఫొటోలు తీసి సంబంధిత అంతర్జాల వేదికలో నమోదు చేసి వెంటనే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ సహాయకులు ప్రతి పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.మరుగుదొడ్లు, మరమ్మతులు, విద్యుదీకరణ, తాగునీరు, శుద్ధి నీటి కేంద్రాలు, ఫర్నిచర్, ద్వంద్వ బల్లలు, రాత బోర్డులు, రంగుల పనులు తదితర అన్ని మౌలిక వసతుల వివరాలను పూర్తిగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు మండలాల వారీగా పురోగతిని పర్యవేక్షించి, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# కర్మాగారాల్లో భద్రతే తొలి ప్రాధాన్యం

**తరచూ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలి: జేసీ సూరజ్ ధనుంజయ్**

**నంద్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్):** జిల్లాలోని కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు కర్మాగారాల్లో తరచూ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని, వాటిలో అగ్నిమాపక, పోలీస్, అత్యవసర సేవల విభాగాలు భాగస్వాములు కావాలని సూచించారు. గ్రో ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించారు. ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఐ. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 32 ప్రమాదకర కర్మాగారాలను గుర్తించామని, వాటిలో గ్రో ఆగ్రో ఇండస్ట్రీస్‌ను అత్యధిక తీవ్ర ప్రమాదకర కర్మాగారంగా గుర్తించినట్లు తెలిపారు. కార్మికుల భద్రత కోసం సేఫ్టీ కార్యక్రమాలు, శిక్షణలు, మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.



# బుక్కాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మెగా వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు**

**- చెంచు గిరిజన మహిళలకు చీర, సారే**

మహానంది ప్రతినిధి,సెప్టెంబర్ 02 (సంక్షేమ సాక్షి న్యూస్): జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు సహాయ, సహకారాలు



అందించేందుకు జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని శ్రీశైలం నియోజకవర్గం నేతలు కుంచపు వరప్రసాద్, కుంచపు శ్రీనివాసులు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మహానంది మండలం బుక్కాపురం గ్రామం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ముందుగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం నంద్యాల పట్టణానికి చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులైన డాక్టర్ల ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. తర్వాత మహానంది మండల జనసేన నాయకులతో పాటు యువకులు తమవంతు బాధ్యతగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు కుంచపు వరప్రసాద్, కుంచపు శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 50 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. చెంచు, గిరిజన మహిళలకు శ్రావణమాసం పురస్కరించుకుని చీర, సారే అందించి ఆడపడుచులను గౌరవించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, తమ అభిమాన నేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పాల్గొన్నారు.

Printed, Edited, Published and Owned by KURUVA SRINUVASULU, Printed at Uttejitha Publications# 48-80 1 U2, Budhwarapet, A.camp, Kurnool-518002, A.P., Publeshed from H.No. 91/4-31-3-1B BAAJI NAGAR Kurnool-518006, AP, RNI APTEL/2022/82637,Cell: 9951813334, e-mail : sankshemasaakshi@mail.com